# గడచిన చరిత్ర తెరచిన అధ్యాయం

## విభజన పర్వంలో అపూర్వ ఘట్టాలు

జైరాం రమేశ్

అనువాదం

ఎ. కృష్ణారావు

ఎమెస్కో

## విషయసూచిక

ఆంధ్రప్రదేశ్ విభజన (2001–14)కు
సంబంధించి ముఖ్య ఘట్టాలు xi

**I. గడచిన చరిత్ర**

1. సుదీర్ఘ నేపథ్యం 3
2. ఆంధ్రప్రదేశ్‌ను కుదిపేసిన ఆ పదిరోజులు.. ఆతర్వాత 44
3. తెలంగాణతో నా తొలి పరిచయం 60

**II. తెరచిన అధ్యాయం**

4. జిఓఎం పిలుపు 67
5. జిఓఎం సమావేశాలు సాగిన తీరు 73
6. తెలంగాణ ఏర్పాటు దిశగా 77
7. హైదరాబాద్ కోసం పోరు 80
8. కొత్త ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధాని 85
9. రెండు రాష్ట్రాలు– ఒక గవర్నర్ 88
10. అంతర్గత భద్రతకు సంబంధించిన ఆందోళనలు 93
11. జల వనరుల నిర్వహణ 96
12. పోలవరం ఘట్టం 103
13. విద్యా రంగం– 371–డి అధికరణ 112

| | | |
|---|---|---|
| 14. | ఆర్థిక, విత్త పరమైన అంశాలు | 116 |
| 15. | పూర్తయిన ప్రధాన కర్తవ్యం | 120 |
| **III.** | **ఉత్కంఠ భరిత నాటకం, ఆ తర్వాత** | |
| 16. | లోక్‌సభ నాటకం– తొలి సన్నివేశం | 127 |
| 17. | లోక్‌సభ నాటకం– మలి సన్నివేశం | 130 |
| 18. | రాజ్యసభ నాటకం | 136 |
| 19. | తుదిమెరుగులు | 146 |
| **IV.** | **జ్ఞాపకాల్లోంచి..** | |
| 20. | జిఓఎం సమావేశాల్లో వింతలూ విశేషాలు | 157 |
| 21. | చివరి మాట | 171 |
| అనుబంధాలు | | 195 |
| References | | 251 |
| Acknowledgements | | 255 |

# ఆంధ్రప్రదేశ్ విభజన (2001-14)కు సంబంధించి ముఖ్య ఘట్టాలు

| | | |
|---|---|---|
| 27 ఏప్రిల్ 2001 | - | కె. చంద్రశేఖర్ రావు(కెసిఆర్) తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించారు. |
| 30 అక్టోబర్ 2001 | - | తెలంగాణపై, రెండవ రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్‌పై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) తీర్మానాన్ని ఆమోదించింది. |
| 4 మార్చి 2004 | - | 2001 అక్టోబర్ 2001 లో తీసుకున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం ఆధారంగా 2004 లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీల నిర్ణయం |
| 27 మే 2004 | - | తెలంగాణపై తన వైఖరిని ప్రకటిస్తూ యుపిఏ (యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయెన్స్) జాతీయ కనీస ఉమ్మడి కార్యక్రమం (ఎన్‌సిఎంపి) నిర్ణయం |
| 7 జూన్ 2004 | - | తెలంగాణపై ఎన్‌సిఎంపి లో పేర్కొన్న అంశాన్ని రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ పార్లమెంట్ ఉభయ సభలనుద్దేశించి చేసిన ప్రసంగంలో పునరుద్ఘాటించారు. |
| 12 సెప్టెంబర్ 2006 | - | కేంద్ర కేబినెట్ నుంచి కేసిఆర్ రాజీనామా |
| 12 ఫిబ్రవరి 2009 | - | ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తెలంగాణపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రకటన చేశారు. |
| 2 సెప్టెంబర్ 2009 | - | హెలికాప్టర్ ప్రమాదంలో వైఎస్ఆర్ మృతి |

| | |
|---|---|
| 3 సెప్టెంబర్ 2009 | – ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కె. రోశయ్య ప్రమాణ స్వీకారం |
| 29 నవంబర్ 2009 | – తెలంగాణ ఏర్పాటును డిమాండ్ చేస్తూ కెసిఆర్ ఆమరణ నిరహార దీక్ష ప్రారంభం. |
| 7 డిసెంబర్ 2009 | – కేసిఆర్ నిరాహార దీక్ష వల్ల తలెత్తే పరిణామాలు, తెలంగాణపై తీసుకోవాల్సిన తదుపరి చర్యల గురించి చర్చించేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి |
| 9 డిసెంబర్ 2009 | – తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తారన్న అభిప్రాయం కలిగించే విధంగా హోంమంత్రి చిదంబరం రాత్రి 11. 30 గంటలకు ప్రకటన జారీ చేశారు. ఆ వెంటనే కేసిఆర్ నిరాహార దీక్ష విరమణ. |
| 10 డిసెంబర్ 2009 | – డిసెంబర్ 9 ప్రకటనపై పార్లమెంట్ సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు రాజ్యసభలో పి. చిదంబరం, లోక్‌సభలో ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీ స్పందన |
| 23 డిసెంబర్ 2009 | – డిసెంబర్ 9 ప్రకటనపై చిదంబరం మరిన్ని వివరణలు ఇస్తూ మరో ప్రకటన, ముందుకు వెళ్లే మార్గ నిర్దేశం. |
| 5 జనవరి 2010 | – ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 8 గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి చిదంబరం సమావేశం. |
| 3 ఫిబ్రవరి 2010 | – ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ అంశాన్ని పరిశీలించేందుకు శ్రీకృష్ణ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రకటన |
| 24 నవంబర్ 2010 | – ముఖ్యమంత్రి పదవికి కె. రోశయ్య రాజీనామా. మరుసటి రోజు కిరణ్ కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారం |
| 30 డిసెంబర్ 2010 | – నివేదిక సమర్పించిన శ్రీకృష్ణ కమిటీ |

| | |
|---|---|
| 6 జనవరి 2011 | – న్యూఢిల్లీలో చిదంబరం ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం, శ్రీకృష్ణ కమిటీ నివేదిక విడుదల |
| 5 ఆగస్టు 2011 | – లోక్‌సభలో వాయిదా తీర్మానం. తెలంగాణ అంశంపై విస్తారంగా మాట్లాడిన పి. చిదంబరం |
| 2 మే 2012 | – హోంశాఖ గ్రాంట్ల పద్దుపై లోక్‌సభలో చర్చ. చిదంబరం తెలంగాణపై మాట్లాడాడు. |
| 1 ఆగస్టు 2012 | – ఆర్థిక మంత్రిగా పి. చిదంబరం, హోంమంత్రిగా సుశీల్ కుమార్ షిండే బాధ్యతల స్వీకరణ |
| 28 డిసెంబర్ 2012 | – న్యూఢిల్లీలో అఖిలపక్ష సమావేశం నిర్వహించిన హోంమంత్రి సుశీల్ కుమార్ షిండే . నెలరోజులలోపు అంతిమ నిర్ణయం తీసుకుంటామని ప్రకటన |
| 30 జులై 2013 | – ఆంధ్రప్రదేశ్‌ను పునర్వ్యవస్థీకరించి తెలంగాణను ఏర్పాటు చేయాలంటూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం |
| 3 అక్టోబర్ 2013 | – ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ, మంత్రులబృందం ఏర్పాటుకు సిఫారసు చేస్తూ హోంమంత్రి రూపొందించిన నోట్‌ను ఆమోదించిన కేబినెట్ సమావేశం |
| 8 అక్టోబర్ 2013 | – అక్టోబర్ 3న కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేసే చట్టాన్ని రూపొందించేందుకు జిఓఎం ఏర్పాటు |
| 11 అక్టోబర్ 2013 | – జిఓఎం తొలి అధికారిక సమావేశం |
| 19 అక్టోబర్, 2013 | – జిఓఎం రెండవ అధికారిక సమావేశం. |
| 7 నవంబర్ 2013 | – జిఓఎం మూడవ అధికారిక సమావేశం. |
| 12, 13 నవంబర్ 2013 | – ఆంధ్రప్రదేశ్‌లోని రాజకీయ పార్టీలతో జిఓఎం సమావేశం |
| 18 నవంబర్ 2013 | – సీమాంధ్రకు చెందిన కేంద్రమంత్రులు, ముఖ్యమంత్రితో జిఓఎం సమావేశం |

| | |
|---|---|
| 21 నవంబర్ 2013 | – జిఓఎం నాల్గవ అధికారిక సమావేశం. |
| 27 నవంబర్ 2013 | – జిఓఎం ఐదవ, చివరి అధికారిక సమావేశం |
| 3 డిసెంబర్ 2013 | – నివేదికతో పాటు పునర్వ్యవస్థీకరణ బిల్లును ఖరారు చేసిన జిఓఎం |
| 5 డిసెంబర్ 2013 | – జిఓఎం నివేదిక, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లును ఆమోదించిన కేంద్ర కేబినెట్ |
| 12 డిసెంబర్ 2013 | – ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు, 2013ను ఆంధ్రప్రదేశ్ శాసన సభకు నివేదించిన రాష్ట్రపతి |
| 16 డిసెంబర్ 2013 | – ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లును ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, శాసన మండలిలో ప్రవేశపెట్టారు. |
| 30 జనవరి 2014 | – ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు, 2013ను తిరస్కరిస్తూ ముఖ్యమంత్రి 2014 జనవరి 26న ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మూజువాణీ ఓటుతో ఆమోదించిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ, మండలి. ఈ మేరకు 2014 ఫిబ్రవరి 3న జిఓఎంకు సమాచారం అందింది. |
| 4, 5, 6 ఫిబ్రవరి 2014 | – లోక్‌సభలో ప్రవేశపెట్టాల్సిన బిల్లును ఖరారు చేసేందుకు అనధికారికంగా సమావేశమైన జిఓఎం |
| 7 ఫిబ్రవరి 2014 | – ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు, 2014ను ఆమోదించిన కేబినెట్. |
| 12 ఫిబ్రవరి 2014 | – పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లులో మార్పులను పరిశీలించి, ఆమోదించిన కేబినెట్. భారతీయ జనతా పార్టీ నేతలకు ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మధ్యాహ్న విందు ఏర్పాటు |
| 13 ఫిబ్రవరి 2014 | – లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లును ప్రవేశపెట్టిన ప్రభుత్వం. గందరగోళం చెలరేగడంతో జరగని చర్చ. |

| | |
|---|---|
| 17 ఫిబ్రవరి 2014 | – బిజెపి నేతలతో హోంమంత్రి, ఈ పుస్తక రచయిత సమావేశం. |
| 18 ఫిబ్రవరి 2014 | – ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం |
| 19 ఫిబ్రవరి 2014 | – బిజెపి నేతలతో హోంమంత్రి, ఈ రచయిత సమావేశం, ఆ తర్వాత వారితో ప్రధానమంత్రి భేటీ. ముఖ్యమంత్రి పదవికి కిరణ్ కుమార్ రెడ్డి రాజీనామా |
| 20 ఫిబ్రవరి 2014 | – ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లును ఆమోదించిన రాజ్యసభ |
| 1 మార్చి 2014 | – ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లును నోటిఫై చేస్తూ భారత గెజిట్ విడుదల |
| 1 మార్చి 2014 | – ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధింపు. అసెంబ్లీ సస్పెన్షన్. |
| 1 మార్చి 2014 | – కొత్తగా ఏర్పడే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా మంజూరు చేయడంతో పాటు 2014 ఫిబ్రవరి 20న ప్రధానమంత్రి రాజ్యసభలో చేసిన పలు వాగ్దానాలను అధికారికంగా ఆమోదించిన కేబినెట్. |
| 4 మార్చి 2014 | – తెలంగాణ ఏర్పాటుకు 2 జూన్ 2014ను నియామక తేదీగా నోటిఫికేషన్ తేదీ గా నిర్ణయం |
| 10 ఏప్రిల్ 2014 | – ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 అమలుపై రాష్ట్ర గవర్నర్, సీనియర్ ప్రభుత్వాధికారులతో హైదరాబాద్‌లో ఈ రచయిత సమగ్ర సమీక్ష |
| 29 మే 2014 | – భారత గెజిట్‌లో పోలవరం ఆర్డినెన్స్‌పై నోటిఫికేషన్ |
| 2 జూన్ 2014 | – బాధ్యతలు చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం |
| 8 జూన్ 2014 | – కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో బాధ్యతలు స్వీకరించిన కొత్త ప్రభుత్వం |

| | |
|---|---|
| 8 జులై 2014 | – 2014 మే 29న జారీ చేసిన ఆర్డినెన్స్ ను అదే తేదీనుంచి అమలులోకి తీసుకువచ్చేందుకు ఈ ఆర్డినెన్స్ స్థానంలో లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లును ప్రవేశపెట్టిన ప్రభుత్వం. |
| 11 జులై 2014 | – లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు, 2014 ఆమోదం |
| 14 జులై 2014 | – రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు ఆమోదం |
| 17 జులై 2014 | – ఆర్డినెన్స్ జారీ చేసిన తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లును నోటిఫై చేశారు. |

# 1

## సుదీర్ఘ నేపథ్యం

**1953** అక్టోబర్‌లో భారత దేశంలో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రం ఆంధ్ర జన్మించింది.

1956 నవంబర్‌లో పార్లమెంట్ ఆంధ్రప్రాంతాన్ని నిజాం అంతకుముందు పాలించిన హైదరాబాద్‌లోని తెలుగు మాట్లాడే ప్రాంతాలతో విలీనం చేసి తెలుగు భాష మాట్లాడే సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని ఈ ప్రాంతాలను తెలంగాణ అనేవారు.

2014 ఫిబ్రవరిలో పార్లమెంట్ ఆంధ్రప్రదేశ్‌ను విభజించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది.

58సంవత్సరాల్లో చక్రం మళ్లీ పూర్తిగా వెనక్కి తిరిగింది.

ఎందుకిలా జరిగింది?

ఎలా జరిగింది?

అసలేమి జరిగింది?

ఈ పుస్తకం ఈ ప్రశ్నలపై వెలుగు సారించింది. – ఈ ప్రశ్నలు రెండు పక్షాల్లో ఉద్వేగాలను రేకెత్తించాయి. 2013 అక్టోబర్ ప్రారంభం నుంచి దాదాపు ఏడు నెలల

---

*నోట్:* జవహర్‌లాల్ నెహ్రూ నుంచి సి. రాజగోపాలాచారికి వచ్చిన లేఖలన్నీ న్యూఢిల్లీలోని నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీలో రాజాజీ కలెక్షన్స్ నుంచి తీసుకున్నవి. నెహ్రూ నుంచి రాజాజీకి వచ్చిన లేఖలన్నీ జవహర్‌లాల్ నెహ్రూ కలెక్టెడ్ వర్క్స్‌కు చెందిన వేర్వేరు సంపుటిలనుంచి తీసుకున్నవి.

పాటు విభజన కార్యక్రమంలో నేను సన్నిహితంగా పాల్గొన్నాను. ఆ సంక్షుభిత కాలం గురించి నా కథనం ఇది. నా స్వానుభవ సంరచితమిది.

కాని ఈ కథనం వెనుక పలు మలుపులతో కూడిన ఒక చారిత్రక సందర్భం ఉంది.[1] ఒక సుదీర్ఘమైన రాజకీయ నేపథ్యం కూడా ఉంది.

అందువల్ల భారత దేశంలో 29వ రాష్ట్రం ఎలా ఏర్పడిందో నా కథనాన్ని ప్రారంభించే ముందు నేను కాలంతో వెనక్కి పయనించి ఫిబ్రవరి 2014లో జరిగిన ఘట్టానికి రంగస్థలాన్ని రూపొందిస్తాను.

★

బ్రిటిష్ వారి కాలంలో మద్రాస్ ప్రావిన్స్‌లో తమిళ– తెలుగు ప్రాంతాలు రెండూ ఉండేవి. ఈ ప్రావిన్స్‌లో కొన్ని కన్నడ, మళయాళం మాట్లాడే జిల్లాలు కూడా ఉన్నాయి. ఆంధ్రను ఒక ప్రత్యేక భాషా ప్రయుక్త ప్రాంతంగా గుర్తించాలన్న డిమాండ్ 1913నుండే ఉండేది. భాషా ప్రయుక్త ప్రాంతాలను గుర్తిస్తామని 1920లో జరిగిన నాగపూర్ సదస్సులో భారత జాతీయ కాంగ్రెస్ ఆధికారికంగా ఒక వాగ్దానాన్ని కూడా ప్రకటించింది. మరుసటి ఏడాదే 21 ప్రాంతీయ విభాగాల్ని భాషా ప్రాతిపదికన ఏర్పాటు చేయడం ద్వారా కాంగ్రెస్ తన వాగ్దానం అమలును ప్రారంభించింది. ప్రత్యేక ఆంధ్ర, కర్ణాటక, సింధ్ ప్రాంతాలను ఏర్పాటు చేయాలని 1927 మే లో జరిగిన మద్రాస్ సదస్సులో కాంగ్రెస్ డిమాండ్ చేసింది. 1928లో భాష ప్రాతిపదికగా ప్రాంతాలను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉన్నదని మోతీలాల్ నెహ్రూ నివేదిక స్పష్టీకరించింది. తమిళ, తెలుగు, కన్నడ, కేరళ ప్రాంతాలకు ప్రత్యేక ప్రావిన్స్‌లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మద్రాస్ అసెంబ్లీ తీర్మానం ఆమోదించింది. కాని బ్రిటిష్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించలేదు[2].

1939 జూన్ 24, 27 తేదీల మధ్య జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో కూడా ఈ మేరకు ఒక తీర్మానాన్ని ఆమోదించారు. అది ఇలా పేర్కొంది– ప్రత్యేక ఆంధ్రా ప్రావిన్స్‌ను ఏర్పాటు చేసేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బలంగా అభిప్రాయపడుతోంది. ఈ తీర్మానాన్ని లిఖించింది ఎవరో కాదు సాక్షాత్తు మహాత్మాగాంధీయే[3]. అంతకుముందు (1938 డిసెంబర్ 23న) ఆయన ప్రత్యేక ఆంధ్రా ప్రావిన్స్ ఏర్పాటును సమర్థిస్తూ